


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:249 ఆదివారం ,2-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# టీమ్ స్పిరిట్ - టీమ్ వర్క్

- వచ్చే విపత్తుల్ని ఇదే స్ఫూర్తితో ఎదుర్కొందాం
- మొంథా తుఫాన్ ఫైటర్లు అందరికీ ధన్యవాదాలు
- ఉత్తమ సేవకుల్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- 137 మందికి మెమొంటోలు, ధృవపత్రాల అందజేత
- జిల్లాస్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు





**అమరావతి, నవంబర్ 1: (లక్ష్యం న్యూస్)**
మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం...ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు.

**సాంకేతిక సాయంతో అధిగమించాం**
'రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయి... ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్ధ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం. ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు... వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ.., ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించాం. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశాం. అతి పెద్ద తుఫాన్‌ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు.

**ముందు జాగ్రత్తతో తప్పిన వరద నష్టం**
'డ్రోన్ల ద్వారా తుఫానులో చిక్కకున్నవారి ప్రాణాలు కూడా కాపాడాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని, ఓ ప్రార్థనామందిరంలో చిక్కుకున్న 15 మందిని కూడా కాపాడగలిగాం. అంతా కలిసి చేసిన సమష్టి కృషితో ఇది సాధ్యమైంది. 602 డ్రోన్లను కూడా ముందస్తుగానే సిద్ధం చేసుకున్నాం. ఓ ఎస్ఓపీని తయారు చేసుకుని శాటిలైట్లు, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించాం. ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించాం. అందుకే భారీ వర్షాలు కురిసినా నీరు అంతా కిందికి సులువుగా ప్రవహించింది. తద్వారా వరద ముప్పు తగ్గింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్ర స్థాయిలో అందరినీ అప్రమత్తం చేసి రక్షణగా నిలిచారు. సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అంతా కలిసి ప్రజలను కాపాడటంలో సఫలీకృతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు అంతా బాగా పనిచేశారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించాం. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. వారి సహకారం కూడా ప్రభుత్వానికి అవసరం. అని ముఖ్యమంత్రి అన్నారు.

**త్వరలో గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ**
అలాగే, గతంలో ఏ అంశం చెప్పాలన్నా గ్రామాల్లో టాంటాం వేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైకుల ద్వారా హెచ్చరికలు పంపామని ముఖ్యమంత్రి చెప్పారు. త్వరలో రాజధాని నుంచే గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, డోలా బాలవీరాంజనేయ స్వామి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ నూతన అసెంబ్లీ కాంప్లెక్స్‌ను

# ప్రారంభించిన ప్రధాని

**(రాయపుర్ నుంచి)**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగాన్ని రచించిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు ముఖ్య నేతలు ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నవ రాయపుర్‌లో నూతనంగా నిర్మించిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ భవంతినిప్రధాని శనివారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధి జర్నీలో స్వర్ణయుగానికి ఇది ప్రారంభమని ఆ సందర్భంగా ఆయన అభివర్ణించారుఛత్తీస్‌గఢ్‌తో తనకున్న అనుబంధాన్ని ప్రధాని వివరిస్తూ, తన కెరీర్‌ను మలుచుకోవడంలో రాష్ట్రం, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఎంతో ఉందని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి అని, ఈ ఏడాది దేశానికి 'అమృత్ మహోత్సవ్' అని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ కలల సాకారానికి తాను సాక్షినని అన్నారు. నూతన అసెంబ్లీ భవన ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకేసారి పింఛన్లు పెంపుదల

# చారిత్రాత్మక నిర్ణయం




- నిరాధారణకు గురైన నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు గొప్పవరం
- జిల్లాలో 2,60,036 మందికి రూ 113.72 కోట్లు పంపిణీ
- ఒక్క చాట్రాయి మండలంలోనే వివిధ రకాల పింఛన్లు 8,305 మందికి రూ 3 కోట్ల 52 లక్షల 60 వేల రూపాయలు పంపిణీ
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు/ చాట్రాయి, నవంబరు 01: (లక్ష్యం న్యూస్)**
చాట్రాయి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి పింఛన్లు పెంపుదల చారిత్రాత్మక నిర్ణయంమండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, మెయిన్ రోడ్డు, సాగర్ బజార్లో శనివారం అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి, మంత్రికి ఘనస్వాగతం పలికాను. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, మంత్రి ఘనంగానివాళులు అర్పించారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో 100 మందికి పైగా గొర్రెలు పెంపకం దారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ 4 లక్షలు చొప్పున నాలుగు కోట్లు మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని, బ్యాంకు అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా మాట్లాడారు.
ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున పింఛన్లను సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.బద్రు, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో

### ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



**(లక్ష్యం న్యూస్)**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, టీడీపీ ఎన్ఆర్ఐ వింగ్ చప్పిడి రాజశేఖర్, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని స్మరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షించారు. భారతదేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.

## కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి

**తాడేపల్లి: (లక్ష్యం న్యూస్)**
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక కార్యక్రమాల్లో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ మేరకు వైయస్ జగన్ ఓ ప్రకటన విడుదల చేశారు. వైయస్ జగన్ ఏమన్నారంటే..శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం. మీడియాలో సమాచారం మేరకు 10 మంది మరణించారని తెలుస్తోంది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలి. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి 6గురు భక్తులు మరణించారు. అలాగే సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటివరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది. ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది.

# రూ 1000 కోట్లు

## పోలవరం నిర్వాసితులకు

# పంపిణీ

- వేలేరుపాడులో పండుగ వాతావరణం
- 2026 డిసెంబర్ కల్లా ఫేజ్ -1 నిర్వాసితులందరికీ పూర్తిస్థాయి పరిహారం ఇచ్చి తీరతాం
- పరిహారం పంపిణీలోదళారులను నమ్మొద్దు, మోసపోవద్దు
- నిర్వాసితులకు పరిహారం పంపిణీ సభలో మంత్రి నిమ్మల



**ఏలూరు జిల్లా-వేలేరు పాడు. (లక్ష్యం న్యూస్)**
పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణం లో జరిగిన నిర్వాసితుల సభలో రూ. 1000 కోట్లు పంపిణీ చేశారు. నిర్వాసితులకు భూసేకరణ, మరియు పునరావాసం పరిహారం నగదును బ్యాంకు ఖాతాలలో జమ చేసే కార్యక్రమం పూర్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. చారిత్రక పోలవరం ప్రాజెక్టు కు సంబంధించి త్యాధనులైన నిర్వాసితులందరికీ పరిహారం అందించడంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు కొండంత అండగా నిలిచిన పవన్ కళ్యాణ్, వీరికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతునిచ్చిన ప్రధానమంత్రి మోదికి మనమంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని పిలుపునిచ్చారు. నాడు నేడు కూడా చంద్రన్న హయాంలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందని రామానాయుడు స్పష్టం చేశారు. అందులో భాగంగానే 2016 లో రూ. 700 కోట్ల రూపాయలు పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈ ఏడాది జనవరిలో 900 కోట్లు ఇచ్చిన సంగతి మీకు తెలుసు అన్నారు. ఇప్పుడురెండోసారి 1000 కోట్లు మీ ఖాతాల్లో జమవుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా నిర్వాసితులందరినీ కూటమి ప్రభుత్వం నిండు మనసుతో ఆదరిస్తుందన్నారు. మీకు అండగా నిలబడుతుందన్నారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. నిర్వాసితులందరినీ గాలికి వదిలేశారు. ఆశ్రయం కోల్పోయిన మీరందరూ వరదల సమయంలో పడ్డ అష్ట కష్టాలు మా అందరికీ తెలుసు అన్నారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 72% ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే.. 2019- 24 మధ్య వైకాపా అరాచక ప్రభుత్వం మూడు శాతం కూడా పూర్తి చేయలేకపోయింది అన్నారు. పోలవరం నిర్మాణ ప్రగతిని పాతికేళ్ళు వెనక్కి నెట్టేసింది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం నిర్మాణం గాడిలో పెట్టడంతో పాటు, ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులైన మీ అందరికీ అండగా నిలబడ్డ సంగతి గుర్తించాలన్నారు. అన్యాయం చేసిన వైకాపా పార్టీని , జగన్మోహన్ రెడ్డిని రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం మీరు గుర్తు ఎరగాలన్నారు.నాడు జగన్ పాలనలో నిర్వాసితులు తమను తెలంగాణాలో కలిపేయమని రోడ్డెక్కి అందోళన చేసిన పరిస్థితిని మంత్రి గుర్తు చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పునరావాస కాలనీల నిర్మాణానికి ఒక్క బస్తా సిమెంట్ పని గానీ, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహాం గానీ ఇవ్వలేదని మంత్రి దుయ్యబట్టారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన రూ.3385 కోట్ల రియంబర్స్మెంట్ నిధులను కూడా, ప్రాజెక్టు నిర్మాణానికి గానీ, నిర్వాసితులకు గానీ, అందించకుండా దారి మళ్లించారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఫేజ్ 1 కింద 41.15 మీటర్ల కాంటూరులో, 2026 జూన్ నాటికి సహాయ, పునరావాసం,ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. పునరావాసం, కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ. 739 కోట్లతో ఇటీవలే టెండర్లు పూర్తయ్యాయని ప్రకటించారు. ప్రస్తుతం 75 నిర్వాసిత కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయన్నారు. సమాంతరంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.తొలిదశ ఆర్అండ్ఆర్ 2026 జూన్ లోపు పూర్తి చేస్తామని చెప్పారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.భూసేకరణ, పరిహారం విషయం లో దళారుల పాత్ర ఉంటే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందుకు ఆరు నెలలు ముందే ఫేజ్ -2 నిర్వాసితుల పరిహారం తదితర సమస్యలు పరిష్కరిస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.

## మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన

### హోం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ప్రశంసించిన

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, నవంబర్ 1: (లక్ష్యం న్యూస్)**
మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హోం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని శనివారం అమరావతిలోని ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనితకు ప్రశంసా పత్రం మరియు ఉత్తమ సేవా అవార్డు ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. తుఫాను సమయంలో ప్రజల రక్షణ, సహాయక చర్యల సమన్వయంలో కీలక పాత్ర పోషించినందుకు హోం మంత్రిని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజాసేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన మార్గం మాకు దిశానిర్దేశమన్నారు.మీ శిష్యరికంలో ప్రజలకు సేవ




చేయడం నేర్చుకున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. మీ చేతుల మీదుగా 'సైక్లోన్ మొంథా ఫైటర్' సర్టిఫికెట్ స్వీకరించడం, మీ నుంచి ప్రశంసలు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. ముఖ్యమంత్రి గారి మార్గదర్శకం లోనే మొంథా తుఫాను సమయంలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా కాపాడగలిగాం అని అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు.

# పల్లగిరి గ్రామంలో సామాజిక సేవా స్ఫూర్తి - పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో శనివారం నాడు సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్నితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమినేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, విధవలు, వికలాంగులు, నిరుపేదలు ఇలా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వారిని అడిగితెలుసుకున్నారు.ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని చెప్పారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ప్రతి పెన్షన్ దారుడికి పెన్షన్ అందడం ద్వారా వారిలో భరోసా పెరుగుతోంది. ప్రజల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని తెలిపారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ లను తమ మధ్య చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, పెన్షన్ అందజేతలో చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలు, గ్రామస్తులు స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద ప్రవాహం ఎక్కువగా ఉంది నదిలోకి వెళ్లొద్దు...!

## తహసీల్దా సిద్ధార్థ్



**కొల్లిపర నవంబర్ 01 (లక్ష్యం న్యూస్)**

వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల లంక గ్రామాల రైతులు, కృష్ణ పరివాహన ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సిద్ధార్థ అన్నారు. నిన్న సాయంత్రం కొల్లిపర రీచ్ వద్దకు వెళ్లి రైతులతోనూ, గ్రామస్తులతోనూ మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి ఈరోజు సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రకాశం బ్యారేజీ నుంచి 4,56,400 క్యూసెక్కుల వరద నీటిని దిగువ విడుదల చేస్తున్నారని చెప్పారు. ఇంకో రెండు రోజుల్లో వరద ఉధృతి తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నందువలన ఈ రోజులు లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ సూచించారు. అవసరం అయితే తప్ప నదీ ప్రవాహంలో ప్రయాణించవద్దని చెప్పారు. తదనంతరం మున్నంగి గ్రామం వద్ద నదీ ప్రవాహాన్ని పరిశీలించారు తహసిల్దార్. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి సిద్ధార్థ తో పాటు వీఆర్వో, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# వితంతువులకు నూతన పెన్షన్ల పంపండి



**కొల్లిపర నవంబర్ 01 (లక్ష్యం న్యూస్)**

మండలంలో వల్లభాపురం గ్రామంలో పెన్షన్ల కంపెనీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పెన్షన్ల కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగ సాంబ రెడ్డి గారు పాల్గొని వతంతువులకు, అవ్వ, తాతలకు, అంగవైకల్యులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్నటువంటి పెన్షన్ సొమ్మును ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బందితో కలిసి అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంద్రా స్వామి రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు శ్రీరామున్ రెడ్డి, ఆరిగా పూర్ణచంద్రారెడ్డి, కొమ్మారెడ్డి గోపిరెడ్డి, కొండ కృష్ణారెడ్డి, వల్లభాపురం కిషోర్, వల్లభాపురం జయరావు , దున్న అరుణ రావు, రొయ్యూరు రాంబాబు, చదలవాడ నాని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొల్లిపరద

- అదేవిధంగా కొల్లిపర గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ, వి బసవేశ్వర రావు, కేసన పోతురాజు, ఆరిమండ్ల మల్లేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- బొమ్మువారిపాలెం గ్రామంలో వింత రంగారెడ్డి చనిపోయినందున వారి పెన్షన్ నగదును వారి భార్య వింత భారతీ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లి రజనీ, బూత్ కో కన్వీనర్ తుమాటి రాజేంద్రప్రసాద్ పాల్గొనడం జరిగింది.
- అత్తోట మరియు యాదవపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు స్థానిక నాయకు లు అత్తోట గ్రామ అధ్యక్షులు దాసరి నరసయ్య, ఎంపీటీసీ బొల్లి మంత బాబు తో కలసి అందించడం జరిగినది.

కూటమి ప్రభుత్వం పెంచినటువంటి పెన్షన్ నగదును ప్రతి నెల ఒకటో తారీకు 90% ప్రజలకు అందించడం జరుగుతుంది. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రతినెల 1వ తేదీ ప్రజలు అందరికీ పెన్షన్ నగదును ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం ముందు ఉందని చెప్పటానికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎంతో గర్వపడుతున్నారు.

# వరద నీటి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**గిద్దలూరు నవంబర్01 లక్ష్యం న్యూస్**

కంభం మండలంలోని కంభం చెరువు అలుగును సందర్శించి వరద నీటి ప్రవాహాన్ని స్థానిక గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డితో కలసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు.మార్కాపురం ఇంచార్జి సబ్ కలెక్టర్, ఇరిగేషన్, ప్రాజెక్టు ఎస్ఈ లు, గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావంతో పాక్షికంగా దెబ్బతిన్న మొక్కజొన్న పొలాలను

## విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్,ప్రభుత్వవిప్ తంగిరాలసౌమ్య

**నందిగామ, నవంబర్ 1, (లక్ష్యం న్యూస్)**

నందిగామ మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఇటీవల సంభవించిన తుఫాను ప్రభావంతో పాక్షికంగా దెబ్బతిన్న మొక్కజొన్న పొలాలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.తుఫాను కారణంగా పంటలు నేలకొరిగిన పరిస్థితిని పరిశీలించిన నేతలు, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొక్కజొన్న పంటకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కేశినేని



శివనాథ్ మాట్లాడుతూ, "రైతుల నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి, తగిన పరిహారం అందించేందుకు కృషి చేస్తాం. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సహాయ నిధుల కోసం ప్రయత్నిస్తాం" అని తెలిపారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతుల పక్షాన నిలబడి, నష్టపోయిన ప్రతి కుటుంబానికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేస్తాం" అని పేర్కొన్నారు.అధికారులు తుఫాను ప్రభావంపై నివేదికను ప్రజాప్రతినిధులకు అందజేస్తామని తెలియజేశారు. పంటల నష్టంపై అంచనా ప్రక్రియ కొనసాగుతున్నదని, త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల చైర్మన్లు, వివిధ హోదాల డైరెక్టర్లు, కూటమిక్ నేతలు,అధికారులు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి మరమ్మతులు

## మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**మంగళగిరి నవంబర్ 01 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని ఎన్నారై ఆసుపత్రి సమీపంలోని రహదారికి మరమ్మతులు పూర్తి చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా రహదారి పక్కనే ఉన్న డ్రైనేజి కాలువ పొంగి ప్రవహించడంతో రహదారి గుంతలు మయంగా మారి స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజల సమస్యపై స్పందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ గుంతలమయంగా మారిన రహదారికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని నగరపాలక సంస్థ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు సుమారు రూ.5లక్షల వ్యయంతో రహదారికి మరమ్మతులు పూర్తి చేశారు. కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ ల నిర్మాణ ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో శాశ్వత రహదారి నిర్మాణాలు చేపట్టే విషయంలో కొంత జాప్యం జరుగుతోందని, వీలైనంత త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా శాశ్వత రహదారుల నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. కాగా గుంతలమయంగా మారిన రహదారికి మరమ్మతులు



నిర్వహించి తమ రాకపోకల ఇబ్బందులను తీర్చిన మంత్రి నారా లోకేష్ కు, నగరపాలక సంస్థ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతమైన మోడల్ స్కూలు విద్యార్థుల పరిశీలన పర్యటన(Exposure Visit)




**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని పి.ఎం.శ్రీ.ఎ.పి.మోడల్ స్కూలు విద్యార్థులు కోటప్పకొండ లోని త్రికోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆ తరువాత జంతు ప్రదర్శనశాలని, పార్కుని సందర్శించారు. పి.యం.శ్రీ.(కేంద్ర), రాష్ట్రప్రభుత్వాల వారి సహాయ సహకారాలతో ఏర్పాటు చేయబడిన ఈ సందర్శనా కార్యక్రమంలో మోడల్ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు, మండల విద్యాశాఖ అధికారి బి. బ్రహ్మేశ్వరరావుగారు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు, పాఠశాల వెలుపల నిర్వహించే ఇటువంటి సందర్శన కార్యక్రమాల ద్వారా పిల్లల అవగాహన శక్తి, పరిశీలనా శక్తి పెరుగుతుందని, పరస్పరం సహకరించుకునే మంచి అలవాట్లు కలుగుతాయని, బయట ప్రదేశాలలో మనుషుల ఆచారాలు, సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయన్నారు.అదేవిధంగా ఉన్నత సంస్థలు నిర్వహించడానికి మంచినీరు, పారిశుద్ధ్యం, ఆహారం, తదితర సౌకర్యాలు ఏ విధంగా ఏర్పాటు చేశారో, ఏ సంస్థ అయినా సజావుగా నిర్వహించడానికి వ్యక్తుల మధ్య ఏ విధమైన




సహకారాలు ఉండాలో చూడటం ద్వారా వారు నేర్చుకోగలుగుతారన్నారు. ఇంత మంచి అవకాశాన్ని విద్యార్థులకు కల్పించిన ప్రభుత్వం వారికి మరియు మండల విద్యాశాఖ అధికారిగారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పర్యటనలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన చైర్ పర్సన్ రాధికా రమేష్

**తెనాలినవంబర్01(లక్ష్యంన్యూస్)**

పురపాలక సంఘం పరిధిలో 146.20 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం 2,4,5,7,8,9వ వార్డులలో సిసి రోడ్డు,సిసి డ్రైనేజీ,కల్వర్ట్ ల పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక రమేష్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్,వార్డు కౌన్సిలర్లు అన్నాబత్తుని పద్మజ, వెంకటేశ్వరరావు, తోట రఘురాం మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల



నాయుడు,డి.ఈ.ఈ. ఏ.శ్రీనివాసరావు,ఏ.ఈ. సునీల్



కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ - స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)::**

రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్ల పెంపు, సక్రమ పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం (నవంబర్ 1) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గంలోని మూడు వార్డులలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మొదటగా 19వ వార్డు ప్రశాంతి నగర్, తర్వాత 21వ వార్డు రామిరెడ్డి పేట, చివరగా 23వ వార్డు నవోదయ నగర్లలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు.. ప్రతి వార్డులోనూ ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుని, పెన్షన్ మొత్తాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అనుకూలంగా స్థానిక ప్రజల నుంచి ఆదరణ లభించింది. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఇద్దరు నాయకులు కలిసి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో సామాజిక పెన్షన్ల పెంపు ప్రధానమైనది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సమర్థవంతంగా కొనసాగుతోంది. పెన్షన్లు పెంచి, అర్హులందరికీ నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు.

**లబ్ధిదారుల స్పందన** పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రభుత్వం మా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మా సమస్యలు వింటున్నారు" అని ఒక లబ్ధిదారురాలు ఆనందం వ్యక్తం చేసింది.

# రైతు పక్షపాతిగా సి.సి.ఐ పనిచేయాలి

**గుంటూరు, నవంబరు 1 లక్ష్యం ప్రతినిధి.**

రైతు పక్షపాతిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) పనిచేయాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. పత్తి కొనుగోలుపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులుతో కలిసి సంబంధిత అధికారులతో శనివారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సి.సి.ఐ వ్యవహరించాలన్నారు. పత్తిని ఆరవేసుకునే సదుపాయం రైతుకు లేదని, రైతుల జీవన శైలిని దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గం కాకుమాను మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం




జరిగిందన్నారు. ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు, పత్తి పంట తుఫానుకు బాగాగురిఅయిందన్నారు. అరటి, పసుపు పంటలకు హెక్టార్ కు రూ.35 వేలు చొప్పున ఖర్చు అవుతుందన్నారు. 2500 ఎకరాల్లో వరి నీటి మునిగిందన్నారు. తుఫాను వలన వచ్చిన వరదలకు 89 వేల హెక్టార్ లు పంట నీట మునిగిందని, శుక్రవారం నాటికి 2,500 హెక్టార్ లు నీట మునిగి ఉండగా, శనివారం నాటికి 15 వందల హెక్టార్ లు నీట మునిగి ఉందన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా త్వరితగతిన పంట నష్ట అంచనాలు తయారు చేయించడం జరుగుతోందని చెప్పారు. పత్తి, మిరప, కూరగాయలు వంటి అన్ని ఉద్యాన, వ్యవసాయ పంటలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పత్తికి రూ.8110 లు మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. పత్తి కొనుగోలులో ఏర్పడుతున్న సాంకేతిక అవరోధాలు అధిగమించి కొనుగోలు జరిగేటట్లు అధికారులకు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.

# నరసరావుపేటలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

- శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం
- శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండ వేసి జ్ఞాపకాలు నెరవేర్చారు. అనంతరం నరసరావుపేట శివుని బొమ్మ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పొట్టి శ్రీరాములు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 56 రోజుల పాటు – అంటే డిసెంబర్ 15, 1952 వరకు – ఆ దీక్ష కొనసాగింది. ఆ సమయంలో ఆయన శరీర బరువు 20 కిలోలకు పడిపోయింది. చివరికి మద్రాసు (ప్రస్తుత చెన్నై) ఆయన నివాసంలో ఆత్మార్పణ చేశారు. ఈ త్యాగం వల్లే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షలో 56వ రోజు ముగిసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. ఇది తెలుగు జాతి చరిత్రలో అక్షరాలతో లిఖించిన మహోన్నత త్యాగం. ఆయన ఆశయాలను కాపాడుకుంటూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి" అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 1946 నుంచి 1948 మధ్యకాలంలో హరిజనులకు ఆలయ ప్రవేశం కోసం మూడుసార్లు నిరాహార దీక్ష చేసి హరిజనోదరణకు పాటుపడ్డారు. ఇలాగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొట్టి శ్రీరాములు సేవా సమితి సభ్యులు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో దాదాపు 100 మంది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, బుక్స్ పంపిణీ చేశారు.



# ఇద్దరు దొంగలు అరెస్ట్: సీఐ నారాయణస్వామి



**పెదకాకాని, నవంబర్ 1.లక్ష్యం న్యూస్:** పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 27వ తేదీ రాత్రి ఆటోనగర్ లోని HRC (హైదరాబాద్ రేసింగ్ క్లబ్) వద్ద ఉన్న సేఫ్ లాకర్ ను పగలగొట్టి రూ.4,31,691 నగదు దొంగిలించిన ఇద్దరు నిందితులు ఆటో డ్రైవర్ సయ్యద్ ఖాజా, బత్తుల దిలీప్ కుమార్ లను పెదకాకాని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఆటో, రూ. 3 లక్షల నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. సయ్యద్ ఖాజా పై పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు అయినట్టు తెలిపారు.ఈ సందర్భంగా పెదకాకాని సీఐ నారాయణస్వామి శనివారం మీడియాకి తెలిపారు. కేసును త్వరగా చేధించిన వారిలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, సుబ్బారావు, కానిస్టేబుల్ సుధాకర్, శ్రీనివాసులు, ఇర్ఫాన్ ఉన్నారు.

# నవంబర్ 1st ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంసందర్బంగా వాసవీ పెనుగొండ" గా నామకరణం -పారేపల్లి సాయిబాబు



స్థానిక వాసవి బజార్ లో, ఆర్యవైశ్య సంఘం నందిగామ వారి ఆధ్వర్యంలో సంఘం నేత పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెనుగొండ ను "వాసవీ పెనుగొండ" గా నామకరణం గావించుటకు గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,బి.సి సంక్షేమ శాఖ మంత్రి సవిత సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా కూటమి ప్రభుత్వానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్యాదవ్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు .ఆర్యవైశ్యుల అభీష్టం మేరకు ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకెళ్ళుటకు కారకులైన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ కు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం గావించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు,పబ్బతి జనార్దన రావు,సముద్రాల ఈశ్వరయ్య, పులిపాటి వెంకటేశ్వరరావు, అద్దగిరి కృష్ణమూర్తి,కుంచం విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 20 నెలల్లో రూ.55వేలకోట్ల పింఛన్లు అందించిన ఘనత చంద్రబాబుదే : మాజీమంత్రి ప్రత్తిపాటి.

- ఆర్థిక ఇబ్బందులున్నా.. ఆదాయం లేకున్నా ప్రజాసంక్షేమం..సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు.
- రాష్టాన్ని పెనువిపత్తు కబళించినా.. తీవ్ర నష్టం జరిగినా పింఛన్ల పండుగ ఆగలేదు
- దేశంలో ఏ నాయకుడికి లేని పేరు..ప్రతిష్ఠలు, విశ్వసనీయత చంద్రబాబుకు ఉండటం ప్రజలకు, రాష్టానికి గర్వకారణం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.











**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్** కూటమిప్రభుత్వం ప్రజల సంతోషం, సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి పింఛన్ల పంపిణీయే నిదర్శనమని, కేవలం 20 నెలల్లో రూ.55వేలకోట్లను పింఛన్ల రూపంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందించిన ఘనత చంద్రబాబుదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి పట్టణంలోని 37, 38 వార్డులు, మూడు మండలాల పరిధిలోని లింగుంగుంట్ల, అప్పాపురం, దింతెనపాడు గ్రామాల్లో పేదలసేవలో కార్యక్రమలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.దేశంలో ఏ రాష్ట్రము.. ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా చంద్రబాబు రాష్ట్రంలోని పేదలకు సామాజిక పింఛన్లు అందిస్తున్నారని, ఆదాయవనరులు లేకపోయినా కూడా ప్రజాసంక్షేమానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా ప్రతినెలా ఠంచన్ గా 1వ తేదీన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనన్నారు. మొంథా విపత్తు రాష్ట్రాన్ని కబళించి, తీవ్ర నష్టం కలిగించినా ఏపీలో పింఛన్ల పంపిణీ ఆగలేదంటే అందుకు ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**రాష్టానికి, ప్రజలకు మంచి జరిగితే.. వైసీపీకి, జగన్ కు బాధ..**

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగడాన్ని వైసీపీ భరించలేకపోతోంది. నిత్యం ఏడుస్తూ సమర్థంగా పనిచేస్తున్న కూటమిప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రంలో బాధపడే వారు ఎవరైనా ఉన్నారంటే అది వైసీపీ.. జగన్ మోహన్ రెడ్డేనని, ప్రజలకు పింఛన్లు పంచడాన్ని కూడా ఓర్చుకోలేని స్థితిలో ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రజా సంక్షేమం..రాష్ట్రాభివృద్ధి అనే నిరంతర ప్రక్రియను కూటమిప్రభుత్వం కొనసాగిస్తుందని, దాంతో వైసీపీ బాధతో కుంగి..కృశించి చివరకు రాజకీయాల నుంచే కనుమరుగు అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ చెప్పినట్టు చంద్రబాబు నాయకత్వం సుదర్ఘీ కాలం కొనసాగడం ఖాయమని, ఇతర రాష్ట్రాలు, ముఖ్యమంత్రులు మన ముఖ్యమంత్రి పనితీరును నిత్యం గమనిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ నాయకుడికి లేని పేరు, ప్రతిష్ఠలు.. విశ్వసనీయత చంద్రబాబుకే ఉండటం తెలుదేశంపార్టీకి, ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పోపూరి హనుమంతరావు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు,మద్దూరి వీరారెడ్డి, మద్దుమాల రవి, కోడె హనుమంతరావు, కందిమళ్ళ రఘురామారావు, పోపూరి రాఘవయ్య,తుబాటి కిషోర్, జంగా వినాయకరావు, నెల్లూరి హరిబాబు, దేవవరపుచౌదరి, తోకల రాజేష్, మాణిక్యారావు, పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని గ్రామోత్సవం...



**మంగళగిరి నవంబర్ 01 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో కార్తీక చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బంగారు గరుడ వాహనంపై శ్రీ స్వామివార్ల గ్రామోత్సవం ఘనంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహున్ని బంగారు గరుడ వాహనంపై అధిష్టింపజేసి రంగురంగు పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. గ్రామోత్సవం దేవస్థానం నుండి ప్రారంభమై మెయిన్ బజార్ మీదుగా మిద్దే సెంటర్ కు చేరుకొని, తిరిగి పెద కోనేరు మీదగా దేవస్థానంకు చేరుకుంది. ఆయా పురవీధుల్లో గ్రామోత్సవంలోని శ్రీవారిని భక్తులు దర్శించుకుని టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. దేవస్థాన ఏసి అండ్ ఈవో కోగంటి సునీల్ కుమార్ పర్యవేక్షించారు.

# పల్నాడు జిల్లా కలెక్టర్ ను కలిసిన ఏపీ సిఆర్పిఎఫ్ సభ్యులు



**నరసరావుపేట నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా నరసరావు పేట కలెక్టరేట్ కార్యాలయంలో కృతిక శుక్ల ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనూరి కృష్ణకుమారి, పల్నాడు జిల్లా అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం పాల్గొన్నారు. వినియోగదారుల సమస్యలను తీర్చుట గురించి, కళాశాలలో వినియోగదారుల హక్కుల గురించి వివరించుట, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నిర్వహణపై సమీక్షలు చేయటం జరిగినదని తెలియజేయడం జరిగినది.

# గూగుల్ కాదు గిరిజన విద్యార్థులకు గుక్కెడు నీళ్లు ఇవ్వండి

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయండి

**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం ప్రతినిధి:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా 11వ రోజు గుంటూరు పట్టణంలో వందలాదిమంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శశి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ ఎస్కే యూనివర్సిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు రామకృష్ణ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు,నాసర్ జీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి ఫణీంద్ర నాగభూషణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల నవ్యశ్రీ కోశాధికారి రవి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్ తీసుకువచ్చామని గొప్పలు చెబుతా ఉంది కానీ మారుమూల ప్రాంతమైన పార్వతీపురంలో విద్యార్థులకు నీళ్లు లేక చనిపోతా ఉన్నప్పటికీ నేటికీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గాని రాష్ట్ర అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను




ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107 108 జీవోలు తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టి యువగలం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తాం. పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటు కరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు గతంలో 4,500 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని వెంటనే పునర్ ప్రారంభించాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రామకృష్ణ తదితరులు డిమాండ్ చేశారు..

# బంగారు ,వెండి వజ్రాభరణ ప్రదర్శన అమ్మకం ప్రారంభం

**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం ప్రతినిధి.** రింగ్ రోడ్ సిద్ధార్థ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన బంగారు ,వెండి వజ్రాభరణం ప్రదర్శన అమ్మకం కేంద్రాన్ని రాజధాని వాసులంతా, ముఖ్యంగా మహిళా మణులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవి పిలుపునిచ్చారు. సిద్ధార్థ గార్డెన్స్ లో ఆర్గనైజర్ అన్నపూర్ణ తో కలిసి మూడు రోజులపాటు కొనసాగే వజ్రాభరణ ప్రదర్శన అమ్మకం కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. వివిధ స్టాళ్లలో ఏర్పాటుచేసిన బంగారు ఆభరణాలను తిలకించారు .నిర్వాహకులను అభినందించారు. స్వయంగా వివిధ ఆభరణాలను ఆమె ధరించారు .అనంతరం మాధవి మీడియాతో మాట్లాడారు .మహిళలకు బంగారం ప్రీతి ప్రాత్రమైనదన్నారు .వివిధ వెరైటీలు ,మోడల్ తో కూడిన వజ్రాభరణాలను మహిళలంతా తిలకించి కొనుగోలు చేయాలన్నారు. ముఖ్యంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టేలా ఉన్న ఆభరణాలను అందిపుచ్చుకోవాలని మాధవి పిలుపునిచ్చారు. బంగారం ధరలు పెరిగినప్పటికీ ,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శుభకార్యాలకు ఆభరణాలు కొనడం తప్పనిసరి అయింది. అన్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఆభరణాలప్రదర్శన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాధవి పిలుపునిచ్చారు.



# అమరావతి రోడ్ లో ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం ప్రతినిధి.** అమరావతి రోడ్లో ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాజధాని వాసులకు అందుబాటులో ఉంచినట్లు ,హాస్పటల్ వైద్యులు డాక్టర్ శిల్పాసిందూరి ,డాక్టర్ ప్రత్యూష్ ,జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు వెల్లడించారు. శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్లో ,వివిధ విభాగాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పాసిందూరి ,డాక్టర్ ప్రత్యూష,కృష్ణాం జనేయలు మాట్లాడారు. అత్యంత అధునాతన వైద్యాన్ని ,అతి తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచామన్నారు .ముఖ్యంగా పేద వర్గాలకు వైద్య సేవలో రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర కేసులతోపాటు ప్రసూతి, గుండె ,లివర్, కిడ్నీస్, మోకాళ్ళ నొప్పులు, నరాల వైద్యం అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. వివిధ సర్జరీలను సత్వరమే నిర్వహించేందుకు నిష్ణాత్తులైన వైద్య నిపుణులు ఉన్నారన్నారు. కొత్తపేట శివాలయం వద్ద తమ హాస్పిటల్ ఇప్పటికే పేరు పొందిందని, టూ టౌన్ మరియు రాజధాని వాసులకు అందుబాటులోకి, ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తీసుకు వచ్చినట్లు డాక్టర్ శిల్పాసిందూరి ,డాక్టర్ ప్రత్యూష,కృష్ణ ఆంజనేయులు వివరించారు.

# మృతుని కుటుంబానికి 30 లక్షలు పరిహారం తక్షణమే చెల్లించాలి

**మాచర్ల : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్)** గొర్రెల కాపరి జగ్గప్పుల సాయిని రాళ్లతో కర్రలతో కొట్టి చంపిన రమావత్ బుడ్డా నాయక్ ను కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి రూ. 30 లక్షల నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, పల్నాడు జిల్లా నాయకుడు తిక్క నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాటి మనిషిని కనికరం లేకుండా కొట్టి హత్య చేయడం దారుణమన్నారు. మానవత్వాన్ని మంటగలిపే దుర్ఘటన అన్నారు. హత్య చేసిన వాడిని తక్షణమే కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.

## వీరులపాడు సబ్ ఇన్స్పెక్టర్గా
# నూతన బాధ్యతలు చేపట్టిన బి అభిమన్యు



శనివారం ఉదయం వీరులపాడు స్టేషన్ నందు విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై అభిమన్యు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రపట్ల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# అమరావతి రోడ్ లో వికాస్ క్లినిక్ ప్రారంభం.



**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం ప్రతినిధి.**
అమరావతి రోడ్లో శనివారం వికాస్ క్లినిక్ ప్రారంభమైంది. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ తరపున ఎమ్మెల్యే మాధవి హాజరయ్యారు. క్లినిక్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు .కేవలం 10 రూపాయల ఫీజుతో ఓపి సేవలను వికాస్ క్లినిక్ లో అందించడం హర్షదాయకమన్నారు .పేద మధ్యతరగతి వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వికాస్ హాస్పిటల్ లుఉన్నాయని, గుంటూరు నగరంపాలెం రోడ్ లో మెయిన్ హాస్పిటల్ ఉందన్నారు. అయితే రాజధాని వాసులకు, పశ్చిమ నియోజకవర్గ వాసులకు అందుబాటులో ఉంచేందుకు వికాస్ క్లినిక్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధునాతన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచారని ఎమ్మెల్యే లునసిర్ ,మాధవి వివరించారు. క్లినిక్ లో అత్యవసర సేవలతో పాటు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణులుఉండడం అభినందనీయమన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు
## పెదవడ్లపూడిలో తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ.







**మంగళగిరి నవంబర్ 01 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
తాజాగా విరుచుకుపడిన మోంథా తుఫాన్ ప్రభావంతో మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో అనేక కుటుంబాలు ఇళ్లలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బాధితులకు అండగా కూటమి నాయకులు అండగా నిలిచారు...ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కొంత నగదు సహాయం పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి ప్రభావిత కుటుంబానికి ఆహార ధాన్యాలు, నూనె, పప్పులు, కూరగాయల ప్యాకెట్లు అందజేశారు..జవ్వాది కిరణ్ మాట్లాడుతూ, “మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తుఫాన్ బాధితులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాం. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. తుఫాన్ వల్ల ఎవరి జీవనోపాధి దెబ్బతిన్నా వారికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది” అన్నారు...ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదల రమేష్ బాబు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని సహాయ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరో వార్డులో ఘనంగా వైసిపి కోటి సంతకాల సేకరణ
### ఆరో వార్డు అధ్యక్షుడు పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమానికి విశేష స్పందన





**మధురవాడ లక్ష్యం ప్రతినిధి నవంబర్ 1**
జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ సమీపంలో వైఎస్ఆర్సిపి ఆరో వార్డు అధ్యక్షుడు, అనూష క్యాటరింగ్ అధినేత పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పై వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో చాలా మంది ప్రజలు స్వచ్ఛందంగా ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తున్న తీరును నిరసిస్తూ కోటి సంతకాల సేకరణలో పాల్గొని సంతకాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పోతిన ఎల్లాజీ, పిళ్లా రమణ బాబు, గాదె రోశి రెడ్డి, శియాద్రి కనక రాజు, పోతిన సూరి బాబు, వార్డు మహిళా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి,వాండ్రాసి సూరి అప్పారావు, సత్తి బాబు, నరసింహ రావు, ఎం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమణలే అభివృద్ధికి అవరోధాలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
గత రెండు దశాబ్ధాలుగా అడ్డు ఆపు లేకుండా సాగుతున్న అక్రమణలే మాచర్ల పట్టణాభివృద్ధికి అవరోధాలుగా మారాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పట్టణంలో నూతనంగా నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ప్రభుత్వాసుపత్రి, చిల్డ్రన్స్ పార్క్, టిడ్కో ఇళ్లుల పునర్నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులపై రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి అధికారులతో మాట్లాడుతూ.., రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకులుగా మారిన అక్రమణలు వెనుక ఎంతటి వారు ఉన్నా.., తొలగింపు చర్యలు చేపట్టి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని సూచించారు. అలానే పలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించాలని కోరారు. వాటర్ గ్రిడ్, కేంద్రీయ విద్యాలయం సంబంధించిన నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి,



సంబంధించి శాఖలకు అప్పగించామని తహశీల్దార్ కిరణ్ కుమార్ ఎమ్మెల్యేకు వివరించగా.., సంబంధిత పత్రాలను, రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్



రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, వజ్రం నాయక్, అన్వర్, జానీ శ్యామ్, పలురులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరదల్లో వైసీపీ రాబందుల బురద రాజకీయాలు

- మొంథా మిగిల్చిన సవాళ్లను అధిగమిస్తాం.
- నష్టపోయిన ప్రతిఒక్కరినీ ఆదుకుంటాం.
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడి

**మాచర్ల : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
వరదల్లో రాష్ట్ర ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నానా వెతలుపడుతుంటే, వారికి అండగా నిలవాల్సిన వైసీపీ నాయకులు రాబందుల్లా మారి రాజకీయం చేస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలైన 1, 15, 30, 31వ వార్డులలో పర్యటించిన ఆయన, తుపాను వరద బాధితులకు నిత్యావసర సరుకులు, నగదు సాయం అందించారు. అనంతరం అజాద్ నగర్ కాలనీలో చంద్రవంక వాగుపై ఉన్న లో – లెవల్ బిడ్జి వరదల్లో పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలుసుకుని, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని దుయ్యపట్టారు. శవ రాజకీయాలకు చేయడంలో జగన్ రెడ్డి అండ్ కో పీ.హెచ్.డి లు చేశారని విమర్శించారు. మొంథా తుపాను మిగిల్చిన సవాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అన్నీ విధాలుగా అధిగమిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. వరద బాధితులు, రైతులు ధైర్యంగా ఉండాలని, అందరికీ పరిహారం అందుతోందని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో నియోజకవర్గ పరిధిలోని









దాదాదా వందల ఎకరాలో మిర్చి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని, పంట నష్టపోయిన ప్రతిఒక్క రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, బృంగా రమణ, బండ్ల బ్రహ్మం, శ్రీను, వార్డు, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో కూటమి ప్రభుత్వమే నెంబర్ వన్

**మాచర్ల : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్)**
సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వమే నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని 1వ వార్డు నెహ్రూ నగర్ లో, 15వ వార్డులలో పర్యటించిన ఆయన లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేసి.., స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశంలో ఎక్కడ లేని విధంగా వృద్ధులు, వితంతు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సమూచిత స్థాయిలో పింఛన్ లను అందజేస్తూ.., ప్రజారంజక పాలనే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్,1 వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి కోటిరెడ్డి. 15 వార్డు కౌన్సిలర్ చందు గౌడ్. మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, బృంగా రమణ, బండ్ల









బ్రహ్మం, శ్రీను, వార్డు, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రాట మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- అంగరంగ వైభవంగా అమ్మవారి రాట మహోత్సవ వేడుక
- అమ్మవారి ఉత్సవములు పై ప్రత్యేక దృష్టి సారించిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి నవంబర్ 1**
బురుజుపేట, శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుంచి జరగబోయే మార్గశిర మాసోత్సవములు సందర్భంగా రాట మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజ అనంతరం రాట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేయగా



ఆలయ ఈవో తీర్థప్రసాదములను అందజేశారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవములు ఘనంగా జరగడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలకు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో దర్శనం ఏర్పాట్లు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి శోభారాణి, ఏఈవోలు, ఆలయ సిబ్బంది ,స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి నరసింహాచారి , కూటమి వార్డు అధ్యక్షులు, స్థానిక టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికలకు కంప్యూటర్ కోర్సులు నేర్పించండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావు పేట నవంబరు 01 (లక్ష్యం న్యూస్)::**
నరసరావు పేట పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు కంప్యూటర్ కోర్సులు నేర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. వసతితో పాటూ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందేలా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. 15 రోజుల జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకల నేపథ్యంలో స్థానిక బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో ఆర్వో ప్లాంటు, మెస్, వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కొబ్బరి, వేప మొక్కలు నాటారు. స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన హక్కుల పోరాట వీరుడు బిర్సా ముండా స్మృతిలో నిర్వహించే 15 రోజుల వేడుకలలో వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేసుకోకుండా, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దాసరి అమర్ సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఎక్స్ విజేతలకు విశిష్ట బహుమతులు

**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం ప్రతినిధి**

అమరావతి రోడ్డు హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజులు పాటు జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్, విజన్ ఎక్స్ శనివారం ముగిసింది .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి ,డైరెక్టర్ పి.ఎం ప్రసాద్ ,సభ్యులు అబ్బరాజు రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డి , ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్స్ సుష్మ ,సందీప్ కుమార్ హాజరయ్యారు. సుమారు 219 వైజ్ఞానిక అంశాల్లో ఉత్తమంగా ఉన్న పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనల ను ఎంపిక చేశారు. వేదిక పైకి ఆయా పాఠశాలల చెందిన విజేతలైన విద్యార్థులను ఆహ్వానించి, నగదు తో పాటు. ప్రశంసా పత్రము, జ్ఞాపికలు అందించారు. అలాగే ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన పాఠశాలల విద్యార్థులకు నాలుగున్నర వేలు నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు .సెక్రటరీ రామకృష్ణమూర్తి ,డైరెక్టర్ ప్రసాద్ ,సభ్యులు రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ నర్సిరెడ్డి చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను వారు అభినందించారు .పర్యావరణ




పరిరక్షణ ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యవసర ప్రమాదాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంకేతిక పురోభి పురోభివృద్ధికి సంబంధించిన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలకు బహుమతులు అందించినట్లు వెల్లడించారు. ఫిరంగిపురం మండలం,వేములూరిపాడు జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతిని పొంది కార్పొరేట్




పాఠశాలలకు మిన్నగా నిలిచారు. వారిని ప్రత్యేకంగా అతిథులు అభినందించి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతి బకు ఈ ప్రథమ బహుమతి గీటురాయని పేర్కొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల, పరిశోధనల పట్ల ,నూతన టెక్నాలజీ పట్ల సంపూర్ణ అవగాహన పెంపొందుతుందని రామకృష్ణమూర్తి ,ప్రసాద్, రాజశేఖర్, నర్సిరెడ్డి వివరించారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో...!-మాజీ ఎమ్మెల్యే శివకుమార్



**కొల్లిపర నవంబర్ 01 (లక్ష్యం న్యూస్)**

- **మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ**
- **శివలూరు రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్**

శివలూరు : మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వైఎస్సార్సీపీ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని



శివలూరు గ్రామంలో నిన్న రాత్రి జరిగిన రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సంధ్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలల్ని ఏర్పాటు చేశారన్నారు. కొన్ని కళాశాలలు నడుస్తున్నాయని, మరి కొన్ని కళాశాలలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మెడికల్ కళాశాలల్ని ప్రైవేటు పరంచేసేందుకు సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయడం ద్వారా లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొంది పేద, మధ్యతరగతి ప్రజల విద్యార్థులకు వైద్య విద్యను అందరి ద్రాక్షగా మార్చివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే



భవిష్యత్తులో పేదవాడి పిల్లలు డాక్టర్లు అవుతారని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని బ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ మూత పడిపోయి ప్రజలు ఉచిత వైద్యం కోసం చేతులు చచాలిసిన దుస్థితి ఏపీలో నెలకొందని విమర్శించారు. కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని విజయవంతం చేసి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కళ్లం వెంకటప్పరెడ్డి, అరి కోటిరెడ్డి, అరిగ అశోక్ రెడ్డి, ఆళ్ల శివ నాగిరెడ్డి, సుజాత, వేమూరి దీనమ్మ, కిషోర్ బాబు, భీమవరపు సంజీవరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాకు కావాల్సింది గూగుల్ కాదు గిరిజన విద్యార్థులకు గుక్కెడు నీళ్లు







- **రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.**
- **ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి.**
- **కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలి**
- **ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్లో మౌలిక వసతులు కల్పించాలి.**
- **ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు ఫార్మసీ కళాశాలలో సదస్సు లో మాట్లాడిన విద్యార్థినేతలు**

**నరసరావుపేట నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)::**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా 11వ రోజు నరసరావుపేట పట్టణంలో వందలాదిమంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థుల సదస్సు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు,నాసర్ జీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి ఫణీంద్ర నాగభూషణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల నవ్యశ్రీ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్ తీసుకువచ్చామని గొప్పలు చెబుతా ఉంది కానీ మారుమూల ప్రాంతమైన పార్వతీపురంలో విద్యార్థులకు నీళ్లు లేక చనిపోతా ఉన్నప్పటికీ నేటికీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గాని రాష్ట్ర అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107, 108 జీవోలు తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టి యువగలం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తాం. పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటు కరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు గతంలో 4,500 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని వెంటనే పునర్ ప్రారంభించాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీనీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల బస్సుజాత ముగిసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల లోకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కాసా రాంబాబు మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతాన్ని నరసరావుపేటలో పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులను స్వాగతం పలికి విద్యార్థి నాయకులకు ఘనంగా పూలమాలవేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాత నాయకులు అభి సుమన్ చరణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు భూదాల మనోహర్, పసల దుర్గా ప్రసాద్, విద్యార్థినిలు కాసా ఉదయలక్ష్మి, నాని, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, హర్ష, సన్నీ, చరణ్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సత్యనారాయణ రాజు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అంజిరెడ్డి, కొయ్య శ్రీను,యు. రాజు, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ...

**గుంటూరు (లక్ష్యం న్యూస్)**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పెన్షనర్లకు ఉదయం 6 గంటల నుండే వారి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని, పంపిణీలో నిర్లక్ష్యంగా ఉన్న 56, 27 వార్డ్ సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు టి.రాజాబాబు, సిహెచ్.విజయలక్ష్మీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక కావేరి నగర్ లో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా పెన్షనర్ల ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. నగరంలోని 206 వార్డ్ సచివాలయాల పరిధిలో వృధ్యాప్య, వికాలాంగులు, ఒంటరి మహిళా వంటి 27 కేటగిరిలు వారీగా ఉన్న 57,855 మంది పెన్షనర్లకు రూ. 25,35,40,000లను వారి ఇంటి వద్దనే 1632 మంది వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణకు 57 మంది నోడల్ అధికారులను నియమించి, ప్రతి గంటకు రిపోర్ట్ తీసుకొని, పించన్ల పంపిణీ వేగవంతంకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శనివారం నాటికి 95 శాతం పంపిణీ జరిగిందన్నారు.



# పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

## భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పార్కులను సందర్శించిన జిల్లా కలెక్టర్::ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 01 :**

విశాఖ నగరంలోని పార్కులను, పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖులు వస్తున్నారని, వారు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గాలా డిన్నర్ ఏర్పాటుకు తగిన ప్రదేశాన్ని గుర్తించడంలో భాగంగా శనివారం ఆయన వివిధ పార్కులను సందర్శించారు. ఉడా పార్కు, ఎంజీఎం పార్కు, సీ-హారియర్స్, టీయూ-142, సబ్ మెరైన్, తెన్నేటి పార్కులను పరిశీలించారు. గాలా డిన్నర్ ఏర్పాటుకు అనుకూలంగా పరిస్థితులపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ వసతి, భోజనం చేయడానికి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా ఉండే ప్రాంతాలను ఆయన సునిశితంగా పరిశీలించారు. అవసరమైన మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని, మరమ్మతులు చేయించాలని, మొక్కలను నాటాలని, ఇతర సుందరీకరణ పనులను చేయాలని అధికారులకు చెప్పారు. ఆయన వెంట వీఎంఆర్డీఏ సీఈ వినయ్ కుమార్, ఎస్ఈ భవానీ శంకర్, సెక్రటరీ మురళీకృష్ణ, డీఎఫ్వో శివాణి ఇతర అధికారులు ఉన్నారు.


# సీనియర్ పాత్రికేయుడు ఎమ్మెస్ నాగేశ్వరరావును పరామర్శించిన ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు



**మాచర్ల : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్)**

నియోజకవర్గ సాక్షి పేపర్ ఇన్చార్జి, ఏపీడబ్ల్యూజే యూనియన్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సంగతి తెలిసిందే. ఆయన ఆరోగ్యం కుదుటపడిన అనంతరం ఇంటికి డిశ్చార్జ్ అయిన సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, ఐజేయూ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నాగరాజు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు నరసరాజు, మాగులూరి రాంబాబు, పటాన్ జాన్ ఖాన్, పాపారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, పల్నాడు జానీ, అక్బర్ జానీ, చంద్రారెడ్డి, పగిడిపల్లి విజయ్, ఓరుగంటి చెన్నకేశవరావు, గట్ల కోటిరెడ్డి తదితర మీడియా మిత్రులు కలిసి నాగేశ్వరరావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ – "ఏపీడబ్ల్యూజే యూనియన్ అభివృద్ధి కోసం, తోటి జర్నలిస్టుల హితాన్ని కాపాడడంలో ఎమ్మెస్ నాగేశ్వరరావు విశేష సేవలు అందించారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావుకు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు అందజేశారు. మాచర్ల ఏపీడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో మీడియా మిత్రులు ఏర్పాటు చేసిన 77620 క్యాష్ ను ఎమ్మెస్ నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, యూనియన్ నాయకులు అందజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**

పట్టణ వాస్తవ్యులు కొల్లిపర లక్ష్మీనారాయణ కుమారుని రిసెప్షన్ వేడుక పట్టణములోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు మోహన వెంకట నగేష్ - శేష శ్రీ వైష్ణవి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట దార్ల ఏలియా , లింగాల విజయ్ యాదవ్ , తదితరులున్నారు.

# సాతులూరులో పోలీసుల కార్డెన్ సెర్చ్

## మారణాయుధాలు, వాహనాలు సీజ్





**నాదెండ్ల నవంబర్ 1 లక్ష్యం న్యూస్**

మండలం లోని సాతులూరు గ్రామంలో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 28 వాహనాలను సీజ్ చేయడంతో పాటు పెద్ద మొత్తంలో మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్చార్జి డీఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. పోలీసులు ఇంటింటికి వెళ్లి ప్రతి గృహాన్ని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 28 ద్విచక్ర వాహనాలు (బైక్‌లు) సీజ్ చేయబడ్డాయి. గొడ్డళ్లు, కొడవళ్లు, పలుగులు వంటి మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విస్తృత తనిఖీల్లో చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బరాయుడు, చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్, పలువురు ఎస్ఐలతో పాటు 70 మంది పోలీసులు పాల్గొన్నారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేర కార్యకలాపాలను అరికట్టడానికి ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. సరైన పత్రాలు లేని వాహనదారులపై, అలాగే అక్రమంగా మారణాయుధాలు కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**మధురవాడ లక్ష్యం ప్రతినిధి నవంబర్ 1**

పద్మనాభం మండలం తుని పాలెం గ్రామంలో గడ్డలో కొట్టుకుపోయిన ధనుశ్రీ (13)కుటుంబాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా నేడు పరామర్శించారు చనిపోయిన ధనుశ్రీ కుటుంబానికి నాలుగు లక్షల చెక్కును అందజేశారు కుటుంబానికి అండదండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణ మాజీ ఎంపీపీ నగేష్ కుమార్ తెలుగుదేశం కార్యకర్తలు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ కోర్టులో సానిటరీ ఇన్స్పెక్టర్ తనిఖీలు

## యజమానికి నోటీసులు



**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని గాంధీ పేట ఆర్కే హాస్పిటల్ బజార్‌లో ఉన్న ఒక ఫుడ్ కోర్ట్‌ను సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు శనివారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన ఫుడ్ కోర్టులో ఆహార పరిశుభ్రత మరియు నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, మురుగునీటి కాలువల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ వ్యర్థాలు వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హొటల్ యజమానికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీకి గల కారణాలను సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు వెల్లడిస్తూ, ఈ హొటల్ కారణంగా ఆ ప్రాంతంలో దుర్గంధం వెలువడుతోందని పలువురు స్థానికులు తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదులపై స్పందించి, హొటల్ యజమానికి తక్షణమే నోటీసులు అందజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ





**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని 10వ వార్డులో మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు , శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు , వీరి యొక్క ఆదేశాల మేరకు 10 వ వార్డులో సచివాలయ సిబ్బంది తో పాటు తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నరు. 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 149వ బూత్ కన్వీనర్ పోపూరి లక్ష్మి, వార్డు ప్రెసిడెంట్ వెంకట్రావు, సచివాలయ సిబ్బంది పాల్గొని ఇంటింటికి వెళ్లి పెన్షన్ లు పంపిణీ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

## ఐదవ వార్డ్ లో పించినీల పంపిణీ కార్యక్రమం లో కార్పొరేటర్ మొల్లి హేమలత





**మధురవాడ లక్ష్యం ప్రతినిధి నవంబర్ 1**

కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమ కోసమే నిత్యం పాటుపడుతుందని ఐదవ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పించినీల పంపిణీ కార్యక్రమం లో భాగంగ ఆమె గాంధీనగర్,శివశక్తి నగర్ కాలనీలలో గల లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్ళి పించినీలు అందజేశారు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసమే ఆలోచిస్తూ ఉంటారని, దానికోసం అనేక ప్రణాళికలు రచించారని, అందులో భాగంగానే రాష్ట్రానికి వేల కోట్లు పెట్టుబడులు వరదల వస్తున్నాయని ప్రపంచంలోనే ఐటీ సంస్థలలో గల గొప్పది అయినటువంటి గూగుల్ సంస్థ అమెరికా తర్వాత బయట దేశంలో ఒక్క భారత్ లో గల విశాఖలోనే వేల కోట్లు పెట్టుబడి పెట్టి లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇచ్చేలా రూపకల్పన చేస్తుందంటే అది కూటమి ప్రభుత్వ నరేంద్ర మోడీ, చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ శ్రమ ఫలితం అని, ఇది ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమని, ఇందుకుగాను కూటమి ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. స్థానిక భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో 5వ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేయగలుగుతున్నామని, ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు పనులు చక చక జరుగుతున్నాయని, కొండవాలు ప్రాంతాలలో తుఫాన్ ప్రభావిత కాలనీలలో రక్షణ చర్య నిమిత్తం రక్షణ గోడలు నిర్మించుటకై చర్యలు చేపట్టడం జరుగుతుందని, వార్డులో మౌలిక వసతులు కల్పన గేయంగా ముందుకు వెళ్తున్నామని ఆమె అన్నారు. అలాగే వృద్ధాప్య వితంతు వికలాంగు ల కొత్త పెన్షన్లు తొందరలోనే కోటను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అలాగే ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందించడం జరుగుతుందని సమర్థుడు నాయకుడైతే రాష్ట్రం అభివృద్ధిలో సంక్షేమంలో పరుగులు పెడుతుందని అనటానికి ఇదే నిదర్శనమని కార్పొరేటర్ హేమలత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శిలు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో అమృత్ పథకం రెండో విడత పనులకు శ్రీకారం

## పురపాలక సంఘ చైర్మన్ రఫాని మీడియా సమావేశం

**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**


పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ రఫాని శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో అమృత్ పథకం రెండో విడత పనులను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. చైర్మన్ రఫాని మాట్లాడుతూ, అమృత్ పథకం మొదటి దశలో పట్టణ ప్రజలకు నాలుగు వేల మంచి నీటి కనెక్షన్లు అందించామని చెప్పారు. 48 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు, ఈ పనులు 2014 నుంచి 2019 మధ్యకాలంలో పూర్తయ్యాయని వివరించారు. పథకానికి సంబంధించిన రెండో విడత పనుల కోసం 116 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో ఆగిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. నకరికల్లు నుంచి పట్టణం వరకు పైప్ లైన్ నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు ప్రతి రోజు శుద్ధ త్రాగునీరు అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అదే విధంగా పట్టణంలో 3500 కొత్త ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలన్న ప్రణాళిక ఉన్నట్లు, పండరీపురం ప్రాంతంలోని వెయ్యి ఇళ్లకు రోజువారీ త్రాగునీటి సరఫరా కల్పించనున్నట్లు చెప్పారు. పట్టణంలో పైప్ లికేజ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొత్త పైప్ లైన్ నిర్మాణం చేపడతామని రఫాని వెల్లడించారు. అమృత్ పథకం రెండో విడతను రాబోయే రెండు సంవత్సరాల్లో పూర్తిచేసి ప్రజలకు నిరాటంకమైన త్రాగునీటి సరఫరా అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



# తుఫాన్ బాధితులకి నగదు పంపిణి

## బాధితులకు నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్






**పెదకాకాని, నవంబర్ 1. లక్ష్యం న్యూస్:**

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని యానాది కాలనీ తుఫాన్ ప్రభావంతో 141 కుటుంబాలు నీటి మునగటంతో 385 మంది లబ్ధిదారులకు,3,85,000/- నగదును, లబ్ధిదారులకు శనివారం పొన్నూరు నియోజవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను ప్రభావం తగ్గిన మరుసటి రోజే బాధిత కుటుంబాలకు 1600/- రూపాయల విలువగల నిత్యవసర సరుకులు కూడా అందచేయ్యటం జరిగింది అని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారిని వెంటనే గుర్తించి, పునరావాస శిబిరాలకు తరలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ప్రభుత్వ అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో తుపానులు వచ్చినా, వేలాది ఎకరాల పంట నష్టం జరిగినా ఆయన ఎప్పుడూ పంట పొలాల్లో కాలు పెట్టని వ్యక్తి అని. ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని సమీక్షలు జరిపి తుపాను రావడం ప్రభుత్వ వైఫల్యం వల్లేనని చెప్పడం ఆయన కనీస ఆలోచనా రహితాన్ని చూపుతుందని అన్నారు. తుపానులు ఎవరికీ చెప్పి రావని, వాటిని ఆపడం ప్రభుత్వాల వల్ల లేదా మనుషుల వల్ల సాధ్యం కాదని గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో వైకాపా నాయకులు మాటలు మాత్రమే చెప్పేవారు, బాధితులకు సహాయం చేసింది మాత్రం శూన్యం అన్నారు. ఈ కూటమి ప్రభుత్వ యంత్రాంగం మీకోసం పనిచేసే యంత్రాంగా ఉంది మీకు సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురండి కచ్చితంగా మేము ఎప్పుడూ కూడా మా వంతు సహాయ సహకారాలు మీకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, సొసైటీ అధ్యక్షులు జయ రామిరెడ్డి, రామిరెడ్డి, బోయపాటి రామ్మోహన్, కె మల్లికార్జునరావు, ఆలపాటి సత్యం, మన్నం సత్యం, ఎమ్మార్వో కృష్ణకాంత్, ఎంపీడీవో శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల పేమెంట్ పై అపోహలకు గురికావదు..

**గుంటూరు (లక్ష్యం న్యూస్)**

గుంటూరు నగరంలో టెండర్ ఆమోదం పొందిన అభివృద్ధి పనులను నిర్దేశిత ఎస్టిమేట్ మేరకే కాంట్రాక్టర్లు చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యం కల్గకుండా ప్రారంభించిన పనులను పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని, 2 నెలల్లో నిధి పోర్టల్ ద్వారా కాంట్రాక్టర్ల బిల్లులు అధిక మొత్తంలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని, బిల్లుల పేమెంట్ పై అపోహలకు గురికావద్దని, పూర్తి పారదర్శక విధానంలో చెల్లిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబందించి తమ నుండి ఆమోదం పొందిన టెండర్లకు వర్క్ ఆర్డర్ లు ఇచ్చి, క్షేత్ర స్థాయిలో చేయించడంలో కాంట్రాక్టర్లతో ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్లది కీలకమైన పాత్ర అని, వారు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు డిశంబర్ నాటికి చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూరు శాతం పూర్తి చేసిన పనులను ఎం.బుక్ రికార్డ్, బిల్లులు నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉండే ఏఈలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మార్చి 2025 మార్చి నాటికి వర్క్ ఆర్డర్ పొంది పనులు ప్రారంభించని పనులను నిర్దేశిత విధానం ద్వారా నోటీసులు ఇచ్చి రద్దు చేయాలని ఏఈలను ఆదేశించారు. అలాగే క్షేత్ర స్థాయిలో నూతన రోడ్ల నిర్మాణంకు ముందు డ్రైన్ నిర్మాణం చేయాలని, డ్రైన్ లేకుండా రోడ్లు నిర్మాణం చేయవద్దని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణు గోపాల్, విష్ణు, కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్, డిఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# రెవెన్యూ ఇన్స్పెక్టర్ విధుల నుండి సస్పెండ్..!

**గుంటూరు (లక్ష్యం న్యూస్)**

గుంటూరు నగరపాలక సంస్థ గాంధీ పార్క్ కలెక్షన్ కౌంటర్ సిబ్బంది నుండి వసూళ్లు చేసిన రూ.6,44,875ని మునిసిపల్ కార్పోరేషన్ ట్రెజరీకి చెల్లించకపోవడంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ 4 (ఆర్ఐ) కె.సుబ్బారావుని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ సుబ్బారావు గాంధీ పార్క్ లో టికెట్ కౌంటర్ సిబ్బంది నుండి వసూళ్లు చేసిన నగదుని జిఎంసి ట్రెజరీకి చెల్లించకుండా ఉండడం తమ దృష్టికి వచ్చిందని, తక్షణం ప్రాథమిక విచారణ చేయించగా నిధులు జిఎంసికి జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడడం వాస్తవమని నిర్ధారణ జరిగిందన్నారు. ప్రాథమిక విచారణ నివేదిక మేరకు సుబ్బారావుని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ఆర్థిక నేరానికి పాల్పడినందున క్రిమినల్ కేసు నమోదు చేయించాలని, గాంధీ పార్క్ ప్రారంభం నాటి నుండి కౌంటర్ కలెక్షన్ పై, డిపార్ట్మెంట్ కలెక్షన్ ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించే మరుగుదొడ్లు, కళ్యాణ మండపాలు తదితర పన్ను చెల్లింపుపై పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం ,2-11-2025

# కుంచనపల్లిలో మొంధా తుపాన్ తో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ నేతల బృందం

- కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో సాచివేత వైఖరి అవలంబిస్తుంది.
- మెట్ట ప్రాంతంలో నష్టపోయిన రైతులకు 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- రైతాంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- తక్షణమే రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్



**మంగళగిరి నవంబర్ 01 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రాష్ట్రంలో మొంధా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో రైతులు పండించిన పంట తీవ్రంగా నష్టపోయారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి,ప్రాతూరులో దెబ్బతిన్న పంట పొలాలను సిపిఐ నేతల బృందముతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ నేడు తుఫాను ఫలితంగా ప్రత్యేకించి గుంటూరు,కృష్ణ,ఎన్టీఆర్ జిల్లా, బాపట్ల జిల్లా ఉభయగోదావరి జిల్లాలో తీవ్రంగా రైతులు పంట నష్టపోయారని అన్నారు. రైతు పరిస్థితి చాలా దారుణంగా తయారైందని రైతుకు పంటలు పండడమే కష్టమైపోతుందని దానికి తోడు తుఫాన్లు రావడం వల్ల పంటలన్నీ నష్టపోతున్నాయని అన్నారు.ధాన్యం పంట ఇతర మెట్ట పైర్లు వారి నష్టం ఒక రకంగా ఉంటే ఎవరైతే పండ్ల తోటలు పెట్టుకున్నారో కంద ఆకుకూరలు పండించే రైతులు నష్టపోయారని అన్నారు. ఒక్కొక్క రైతు ఎకరాకు లక్షన్నర పైన నష్టపోతున్నారని ప్రభుత్వం ఇచ్చే సహకారం రైతులకు ఏమి సరిపోవటం లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 26 జిల్లాలలో ఉన్న రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.చిన్న చిన్న పంటలు పండించేవారు ఉల్లి, టమోటా,మామిడి, రైతులు అందరూ కూడా రోడ్డెక్కి పరిస్థితి ఏర్పడిందని వారు పండించే పంటను వృధాగా రోడ్డుపైన పారవేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం రైతులు సంతోషంగా లేరని తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయారని మెట్ట ప్రాంత రైతులు ఎవరైతే నష్టపోయారో వారికి ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలు ఎవరైతే నష్టపోయారు వారికి పూర్తిగా పెట్టుబడి అంతా సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తుఫాను ఆపామని ప్రచారం చేసుకుంటున్నారని కానీ నిజంగా క్షేత్రస్థాయిలో చూస్తే రైతులకు అందాల్సిన సహాయం సక్రమంగా అందడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అయిన మొదటి సంవత్సరం తుపాన్,వరదలతో బుడమేరు వరద వచ్చినప్పుడు విజయవాడ ప్రాంతంలో ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టరేట్లో ఉన్నపుడు పర్యవేక్షించారు. తొమ్మిది రోజులపాటు అక్కడే ఉన్నారు. అప్పుడు మేము కూడా మా ఎంపీ గారితో పాటు వెళ్లి వారిని అభినందించాము. ఆరోజు చెప్పిన మాటకు కట్టుబడి లేరని సంవత్సర కాలంలో బుడమేరు ప్రక్షాళన చేస్తానని చెప్పి అతి గతి లేదని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని విమర్శించారు. అదేవిధంగా రైతాంగం విషయంలో అంతే జరుగుతుందని విమర్శించారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కంటే కూడా అందరికంటే ఎక్కువ బాధల్లో, కష్టాల్లో, అప్పుల్లో, ఉన్నవారు ఎవరంటే రైతాంగమేనని రైతాంగానికి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు గురించి మాట్లాడుతున్నారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే దిగిరావాలని మంత్రులందరూ కూడా రైతాంగ సమస్యల పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సత్యసాయి జయంతి అనే పేరుతో 6 మంది మంత్రులతో కమిటీ ఎందుకని కమిటీ వేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సత్యసాయి ట్రస్ట్ వారికి డబ్బులు ఉన్నాయి వారు జయంతులు జరుపుకుంటారు.అవసరమైతే ప్రభుత్వానికి సహాయం చేస్తారు. రెవెన్యూ, ఫైనాన్స్, హెల్త్ మినిస్టర్ 6 మంది సత్యసాయి జయంతిలో పనిచేయమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రయారిటీ సక్రమంగా ఉండడం లేదని రైతు పేరు టీవీలో చెప్తున్నారు తప్ప రైతుకి సహాయం అందించడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రేపు ఎల్లుండి రెవెన్యూ మంత్రిని కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన పంటల వివరాలు వారి దృష్టికి తీసుకువస్తామని సీఎంను కూడా త్వరలో కలుస్తామని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో సాచి వేత వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ మెంబర్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంధా తుపాన్ మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన జిల్లాల్లో వ్యవసాయ పంటలన్నిటినీ కూడా పూర్తిగా ధ్వంసం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా మెలకువతో పనిచేసినప్పటికీ ఒక ప్రకృతి వైపరీత్యంగా వచ్చిన దాన్ని పూర్తిగా ఆపడం అనేది అసాధ్యమైన విషయమని ప్రధానంగా మంగళగిరి నియోజకవర్గంలో ఆకుకూరలు కంద, చామ,లాంటి పంటలు అరటి తోటలు పూర్తిగా మునిగిపోయాయని భారీగా నష్టానికి గురయ్యాయని అన్నారు. కంద ఎకరానికి సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని కనీసం 50,000 రూపాయలు రైతుకు నష్టపరిహారం ఇవ్వకుండా రైతు కోలుకోలేడని అన్నారు.మరోసారి వ్యవసాయం చేయలేరని వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం హక్కున చేర్చుకొని సంపూర్ణమైన ఇన్సూరెన్స్ పంటల భీమా పథకాన్ని అమలు జరపాలని డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్షాల వాదపు ప్రతివాదపు కన్నా రైతులను కాపాడే చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాస్, కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిపిఐ మంగళగిరి మండల అధ్యక్షులు జాలాది జాన్ బాబు, తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,రైతు నాయకులు నాయకులు జవ్వాది సాంబశివరావు, మరియదాసు, సింగయ్య, శ్యామ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆసరా సీఎం సహాయ నిధి







**వెల్దుర్తి : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్)**
పేదల ఆరోగ్యానికి ఆసరా సీఎం సహాయ నిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. 37 మంది లబ్ధిదారులకు రూ. 26 లక్షల, 80 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, వెల్దుర్తి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## చేసిన టీడీపీ నాయకులు



**మంగళగిరి నవంబర్ 01 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు శనివారం లబ్ధిదారునికి అందజేశారు. బాప్టిస్ట్‌పేటకు చెందిన టంగుటూరి ముకేశ్ బాబుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 23,400 వేల విలువైన చెక్కు మంజూరు కాగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి కొదమల సైమన్, 15వార్డు అధ్యక్షులు మాతంగి రవికిరణ్, రావూరి విజయానంద్, బుల్లా పిచ్చయ్య, వెలగపాటి విలియం తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా నరవర్య హనుమాన్ సింగ్




**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**
భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నరవార్య హనుమాన్ సింగ్ కి పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందించరు. హనుమాన్ సింగ్ మాట్లాడుతూ పార్టీ నియమావళి ప్రకారం నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు పల్నాడు జిల్లా కార్యదర్శి గట్ట హేమ కుమార్ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు మాబు సుభాని బిజెపి నాయకులు ఉప్పల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో సమస్య పరిష్కారం - స్పందించిన అధికారులు, కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

## 89వ వార్డు చంద్రనగర్ అండర్‌పాస్‌లో నిల్వసెప్టెంబర్ 1 నీటి సమస్యకు తక్షణ స్పందన







**గోపాలపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 1:**
విశాఖపట్నం నగరంలోని 89వ వార్డు చంద్రనగర్ అండర్‌పాస్ వే బ్రిడ్జ్‌లో వర్షపు నీరు నిల్వ ఉండిపోవడంతో గత నాలుగు రోజుల నుంచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని ప్రజలు శనివారం రోజున నిరంతరం వార్తల సమాచారం గ్రూప్ ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రస్తావించడంతో అధికారులు దృష్టి సారించారు.స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు ఈ సమస్యపై వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కి సమాచారం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జోన్-8 కమిషనర్ శంకర్రావు తక్షణమే తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టారు.సుమారు మూడు మోటర్ల సహాయంతో నీటిని తోడి, 24 గంటల్లో అండర్‌పాస్‌లోని నీటిని పూర్తిగా తొలగించారు.అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి రాకపోకలు సజావుగా కొనసాగేందుకు ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వ విప్ గణబాబు తక్షణ స్పందన, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత, జోన్-8 కమిషనర్ శంకర్రావు చొరవతో సమస్య వేగంగా పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు."ప్రజల సమస్యలపై ప్రభుత్వం చురుకుగా స్పందించినందుకు ధన్యవాదాలు" అంటూ ప్రజలు అభినందనలు తెలిపారు.

# టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు వెన్నుదన్ను




**వెల్దుర్తి : నవంబర్ 01 శనివారం ( లక్ష్యం న్యూస్)**
టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు వెన్నుదన్ను అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరు కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ నమోదు భీమా పథకం ద్వారా చేరో రూ. 5 లక్షల నగదు చెక్కులను ఆయన అందజేశారు. మాచర్ల పట్టణం 10 వార్డుకు చెందిన అన్నేబోయిన అమర లింగం(42), 9వ వార్డుకు చెందిన షేక్ జిలాని భాష(32) లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు నగదు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదిగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, పట్టణ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో విపత్తుల నిర్వహణకు సమగ్రప్రణాళిక రూపొందించాలి

## ప్లాస్టిక్ నిషేదంలో అదికారులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్





**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి నవంబరు 1:**
ముంథా తుఫాను ఎదుర్కొన్న అనుభవాలతో భవిష్యత్తులో విపత్తుల నిర్వహణకు మరింత సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులకు సూచించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి తుఫాను సమయంలో తీసుకున్న ముందుజాగ్రత్త చర్యల వలన ఫలితాలు, ఎదుర్కొన్న యిబ్బందులు, అధికారులు అనుభవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాయంత్రాగం తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు మరియు జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, సమిష్టికృషి మూలంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా నివారించగలిగినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా అహర్నిషలు శ్రమించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టరు ఆభినందించారు. విద్యుత్ శాఖకు సంబంధించి ముందుగానే సిద్దంచేసుకున్న విద్యుత్ స్థంబాలు, పరికరాలతో విద్యుత్ అంతరాయం రాకుండా పనిచేసారని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గర్బిణీ స్త్రీలందరిని ఆసుపత్రులకు తరలించి సుఖప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకున్నారని, ఇరిగేషను శాఖ అధికారులు నిరంతరం రిజర్వాయర్లు, కాలువలు తనిఖీచేసి అవసరమైన చోట్ల ముందస్తుచర్యలు తీసుకున్నారని, అదేవిధంగా రెవిన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, ఐసిడిఎస్, మునిసిపాలిటీ, రవాణా, గ్రామపంచాయతీ తదితరశాఖలన్ని కూడా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించడంతో తుఫానును సమర్దవంతంగా ఎదుర్కొనడం జరిగిందని కలెక్టరు తెలిపారు. అధికారులు తెలియజేసిన అభిప్రాయాలు, అనుభవాల మేరకు భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలపై చర్చిస్తూ భవిష్యత్తులో కూడా జిల్లా కలెక్టరు సూచనలకు అనుగుణంగా రోడ్డు సదుపాయం లేని గ్రామస్తులను ముందుగానే పరిసరగ్రామాలకు తరలించాలని మరియు మొక్కలు నాటేటప్పుడు గాలివానలకు తట్టుకొనే చెట్లమొక్కలను నాటాలని, ఇండ్లలో పెంచే చెట్లు ఎత్తుగా పెరగకుండా కొమ్మలు కత్తిరించాలని, నదులు, కాలువల గట్లను పటిష్టం చేయాలని, బలహీనంగా గల గట్లను ముందుగానే గుర్తించాలని, ఇసుక బస్తాలను ముందుగా సిద్దం చేసుకోవాలని, వర్షం నీరు పోయ్యే మార్గాలలో పూడికలు, ఆక్రమణలు లేకుండా చేయాలని తెలిపారు. జె.సి.బి.ల వివరాలు ఎల్లప్పుడూ అధికారుల వద్ద సిద్దంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్యంనకు సంబంధించి ప్లాస్టిక్ అతిపెద్ద సమస్యఅని, అనేక కాలువలు ప్లాస్టిక్ కవర్లు, సీసాలు మూలంగా మూసుకుపోతున్నాయని, కాలువలలో చెత్తను వేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ప్లాస్టిక్ సంచులు వినియోగం మానుకోవాలని, అందుకు ముందుగా అధికారులు గుడ్డ, జ్యూట్ సంచులు వినియోగించి, ప్లాస్టిక్ సీసాలు వినియోగించకుండా ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లకు విలువ కల్పించాలని, వాటి పునర్ వినియోగం నకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ముదినేపల్లి మండలం తహసీల్దార్ షేక్. లతీఫ్ పాషా గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగామెమెంటో



మొంతా తుఫాన్ ప్రభావం ముదినేపల్లి మండలం లో పునరుద్ధరణ పనులను మరియు పునరావాస కార్యక్రమాలు చేయడంలో పరుగులు పెట్టించిన ముఖ్య మంత్రినారాచంద్రబాబు.మండలం లో ప్రత్యేక అధికారి CEO Z.P. ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో RIO ఇంటర్మీడియట్ విద్య ఏలూరు వారి ఆధ్వర్యంలో అధికారులు అందరూ ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కర్తవ్యనిర్వహణచేసినందున ప్రభుత్వ అధికారులతో పాటు మీడియా మిత్రులు సహాయ సహకారాలు అందించారు ఈ సందర్భంగా మీడియా మిత్రులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ముదినేపల్లి మండలం తహసీల్దార్ షేక్. లతీఫ్ పాషా గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగామెమెంటో తీసుకున్నారు.

# రూ. 57 లక్షల నూతన వాహనాల ప్రారంభోత్సవం

- అభివృద్ధిలో దూసుకుపోతున్న నరసరావుపేట మున్సిపాలిటీ
- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు









**నరసరావుపేట నవంబర్ 1 (లక్ష్యం న్యూస్)**
నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో శనివారం మునిసిపాలిటీకి సంబంధించిన రూ. 57 లక్షల మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి కొనుగోలు చేసిన నూతన వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, మున్సిపల్ అభివృద్ధికి మరో మైలురాయిని నిర్మించారు. కార్యక్రమంలో ప్రారంభించిన వాహనాల్లో శానిటేషన్ ట్రాక్టర్ మరియు డోజర్ సెట్ (మొత్తం 17 లక్షల రూపాయల విలువతో) మరియు కొత్త జేసీబీ (40 లక్షల రూపాయల విలువతో) ఉన్నాయి. ఈ వాహనాలు మున్సిపల్ పరిధిలో శుభ్రత, రోడ్డు రక్షణ, మరియు అభివృద్ధి పనులకు గణనీయంగా ఉపయోగపడతాయని డాక్టర్ అరవింద బాబు ప్రసంగంలో చెప్పారు. "నరసరావుపేట ప్రజల సౌకర్యం మరియు శుభ్రత కోసం ఈ వాహనాలు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం ద్వారా నరసరావుపేట మున్సిపాలిటీ శుభ్రతా మరియు అభివృద్ధి పనుల్లో మరింత దృఢంగా ముందుకు సాగుతుందని, డాక్టర్ అరవింద బాబు నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత పరిశుభ్రంగా మారుతుందని స్థానికులు అంటున్నారు.

# పట్టణ శాఖ గ్రంథాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) మరియు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ గోరంట్ల నారాయణ ముక్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష గురించి మాట్లాడారు. పొట్టి శ్రీరాములు ను గుర్తుంచుకోవడం ప్రతి ఆంధ్రుడి బాధ్యత అన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చౌత్ర సెంటర్ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సలహాదారులు దాసరి చిట్టిబాబు, గ్రంధాలయ అభివృద్ధికమిటి కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, డా.పీవీ సుబ్బారావు, తో పాటు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సిద్ధాంతి కరిముల్లా, గ్రంధాలయ ఇంచార్జి అధికారి. డి.వీర్రాజు, బి.అజయ్ బాబు, శ్రీవినాయక ట్రస్ట్ చైర్మన్ చంద్రపట్ల మణి కుమార్, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయవాల వద్ద భక్తులు జాగ్రత్తలు పాటించాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్,

**కార్తీక మాసం సందర్భంగా ఆలయాలు, పిక్నిక్ స్పాట్స్ వద్ద ఎటువంటి త్రొక్కిసలాటలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,**



**విజయనగరం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 1::**
కార్తీక మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శివాలయాలు, ఇతర ఆలయాల వద్ద, వన భోజనాలు నిర్వహించే పిక్నిక్ స్పాట్స్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, త్రొక్కిసలాటలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నవంబరు 1న అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - కార్తీమాసంలో అధిక సంఖ్యలో భక్తులు శివాలయాలు, ఇతర దేవాలయాలను దర్శించుకొనేందుకు, వన భోజనాలు చేసేందుకు పిక్నిక్ స్పాట్స్ వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత పోలీసు అధికారులు వారి పోలీసు స్టేషను పరిధిలోని ఆలయాలు, పిక్నిక్ స్పాట్స్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, త్రొక్కిసలాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ముఖ్యంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, త్రొక్కిసలాటలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన ఆలయాలు వద్ద డ్రోన్స్, సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు దర్శనార్ధం క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగు స్థలాలను ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే పిక్నిక్లలు, నదులు, సముద్రాలు, జలపాతాల వద్ద స్నానాలు చేసే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని, ప్రజలను అప్రమత్తం చేస్తూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులను తమ పిల్లలను నదులు, సముద్రాలు, జలాపాతాల వద్ద విడిచిపెట్టవద్దని, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు వారి సూచనలను పాటించాలన్నారు. పోలీసుల సహాయం కోసం లేదా పోలీసులకు సమాచారంను అందించేందుకు డయల్ 100/112 లకు ఫోను చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు. ఆలయాలు, పిక్నిక్ స్పాట్స్ వద్ద భద్రత ఏర్పాట్లును సంబంధిత డిఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని, ఎస్ఐలకు తగిన సూచనలు చేయాలని, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

# కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన పది కుటుంబాల వారికి నా ప్రగాఢ సానుభూతి

**కాశిబుగ్గ భక్తుల మరణాలపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి కాశిబుగ్గ భక్తుల తొక్కేసిలాట ఘటన పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం సనాతన ధర్మాన్ని కాపాడతానన్న పవన్ కళ్యాణ్ కాశీబుగ్గలో జరిగిన ఘోరమైన ఈ తొక్కిసలాట సంఘటనపై సమాధానం చెప్పాలి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**నరసరావుపేట నవంబర్ 01 (లక్ష్యం న్యూస్)::**
శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కాశిబుగ్గ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో పదిమంది భక్తులు మృతి చెందటం చాలా బాధాకరమైన విషయం. అందులో 9 మంది మహిళలు ,ఒక బాలుడు ఉన్నారు. మృతి చెందిన కుటుంబాల వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైకుంఠ ఏకాదశి నాడు తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం జరిగింది. సింహాచలంలో అప్పన్న దేవాలయంలో గోడ కూలి 7గురు చనిపోవడం జరిగింది. ఈరోజు కాశీబుగ్గలో పది మంది చనిపోవడం జరిగింది. మొత్తం 23 మంది ,ఈ ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో దేవాలయాల వద్ద జరిగిన తోకేసలాటలలో భక్తులు చనిపోవడం జరిగింది. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. దేవాలయాల వద్ద 25 వేల మంది వరకు భక్తులు వస్తుంటే, అక్కడ ఒక తిరణాల లాగా జరుగుతూ ఉంటే ,ఈ ప్రభుత్వానికి అక్కడ సెక్యూరిటీని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యం అని తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటే పచ్చ మీడియా రాసే రాతలు ఘోరంగా ఉండేవి, తీవ్రస్థాయిలో జగన్ ని దుమ్మెత్తి పోసేవారు. ఈరోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండబట్టి దేవాలయాల వద్ద ఈ రకంగా భక్తులు చనిపోతున్నా,పచ్చ మీడియా నోరు మెదపకుండా పొరపాటు జరిగిందన్నట్లు వ్యవహరిస్తుందని ,మరి పచ్చ మీడియా చెప్పినట్టు మొందా తుఫాను ను కూడా తిప్పగలిగిన శక్తి ఉన్నటువంటి, చంద్రబాబు నాయుడు ఈ తొక్కిసలాట ఘటనను ఎందుకు తిప్ప లేకపోయాడని ,ఈ భక్తుల మరణాలను ఎందుకు ఆపలేకపోయాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎల్లో మీడియాలో ప్రచారం తప్ప ఈ ప్రభుత్వం చేసేదేమీ లేదనీ ,ఈ భక్తుల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. కార్తీక మాసంలో దేవాలయాలకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు ,తక్షణమే ప్రతి దేవాలయం వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి, దేవాదాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నట్టు అక్కడ ఎమ్మెల్యే ఏమైనట్టు ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్రక్షమని,మరి సనాతన ధర్మాన్ని కాపాడుతున్నానన్న మంత్రి పవన్ కళ్యాణ్ దేవాలయాల వద్ద తొక్కిసలాటలలో జరుగుతున్న ఈ ఘోరమైన సంఘటనల పట్ల ఏం సమాధానం ఏం చెబుతారని , దేవాలయానికి వెళ్లిన భక్తులు తిరిగి వస్తారో, రారో తెలియని దుస్థితిలో ఈ రాష్ట్రం ఉందని,దేవాలయాల లో జరుగుతున్న ఈ మరణాల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్






**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి నవంబర్ 1:**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 8వ జోన్ 98 వార్డు పరిధిలో అప్పన్నపాలెం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు దారిద్య్రరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. 98వ వార్డులో అప్పన్నపాలెం లోని పలువురికి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ జోన్ జోన్ల కమిషనర్ హెచ్ విజయ శంకర్, వార్డ్ కార్పొరేటర్ పీ.వీ. నరసింహం, జివిఎంసి ఏపిడి చిరంజీవి, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చలపతి అధినేత వై వి ఆంజనేయులుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం.

## అవార్డు ప్రదానం చేసిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం, వెర్మంట్,అమెరికా







**గుంటూరు: నవంబర్ 1 లక్ష్యం న్యూస్**
విద్యా మరియు సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న చలపతి విద్యా సంస్థల అధినేత శ్రీ యలమంచిలి వీరాంజనేయులు సేవలు గుర్తించిన బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం,వెర్మంట్,అమెరికా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యారంగంలో గత మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా, సామాజిక సేవే పరమావధిగా కె జి నుంచి పి జి ( స్కూల్, జూనియర్ డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలు) వరకు విద్యా సంస్థలను విజయపథాన నడుపబడుచున్న విద్యా ప్రధాత శ్రీ చలపతి ఆంజనేయులుకు అమెరికా బర్లింగ్టన్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. గౌరవ డాక్టరేట్ అనేది సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు,గౌరవం కలిగిన సంఘ సేవకులను గుర్తించి గౌరవించడమే గౌరవ డాక్టరేట్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ నేపథ్యంలో యలమంచిలి వీరాంజనేయులు అయినప్పటికీ చలపతి విద్యా సంస్థలు స్థాపించిన నాటి నుండి చలపతి ఆంజనేయులు గానే రాష్ట్ర ప్రజలకు సుపరిచితం. నాడు చలపతి పాఠశాల ప్రారంభించిన నాటి నుండి వేలాది మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థితి లో ఉండేలా తీర్చి దిద్దిన దార్శనికుడు, చదువుకునే పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందిస్తూ వారి విద్యోన్నతి విశేషంగా కృషి చేస్తూ...గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలకు అందేందుకు ఆర్థిక సహకారం అందించడం, అభాగ్యులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు అమలు చేయడం,అనేక దేవాలయాల నిర్మాణాలకు ఇతోధికంగా సహాయం అందించడం,ముఖ్యంగా యలమంచిలి ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్యం, ఆధ్యాత్మికమే కాకుండా ఆపద,అత్యవసర సమయంలో పలు సామాజిక సంఘ సేవా కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా వై వి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ అవార్డు వ్యక్తిగతంగా నాకు వచ్చినప్పటికీ చలపతి కి దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత, చలపతి విద్యాసంస్థలను అప్రతిహతంగా నిర్వహిస్తూ,సంఘ సేవలో గుర్తింపు పొందిన చైర్మన్ వై వి ఆంజనేయులు గారికి చలపతి కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పట్టణంలోని పలు స్మశాన వాటికలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్





**చిలకలూరిపేట నవంబర్ 1 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 27 వార్డ్ నందు విశ్వబ్రాహ్మణ స్మశాన వాటిక, హిందూ స్మశాన వాటిక,క్రిస్టియన్ స్మశాన వాటిక, ఏ ఎం జి దగ్గర ఉన్నటువంటి స్మశాన వాటికలను మున్సిపల్ చైర్మన్ షేక్. రఫానిని పరిశీలించారు. పట్టణం లోని స్మశాన వాటికలను వెంటనే జంగిల్ క్లియర్ చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులను ఆదేశించారు మరియు స్మశాన వాటికలో నీరు నిలిచిపోయిన వాటిని మోటార్ల ద్వారా వెంటనే నీటిని తోడించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి మధుమల రవి, నూతలపాటి రాంబాబు, తాడిమల్ల సుందరయ్య,షేక్ ఖరిముల్లా, శీలం నాగేశ్వరరావు, కేరాదేశ్వరి విజ్ఞప్తి మేరకు స్మశాన వాటికలని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా మున్సిపల్ అధికారులను మున్సిపల్ చైర్మన్ రఫాని ఆదేశించారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో నోడల్ అధికారి

## పఠాన్ కరిముల్లా ఖాన్ సేవలకు అభినందన



**గుంటూరు నవంబర్ 1 లక్ష్యం న్యూస్**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా జిఎంసి సేవలను అందించడంలో ప్రతిభ చూపిన నోడల్ అధికారి పఠాన్ కరిముల్లా ఖాన్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం తమ క్యాంప్ కార్యాలయంలో అభినందించారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కరిముల్లా ఖాన్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న ప్రశంసాపత్రాన్ని కమిషనర్ కి అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ నేపథ్యంలో గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా నోడల్ అధికారులను నియమించామని, వారి ద్వారా నగర ప్రజలకు ముందస్తుగా తుఫాన్ ప్రమాదంపై అవగాహన కల్పించామన్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి ఆహారం, త్రాగునీరు అందించామన్నారు. కేటాయించిన విధుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పఠాన్ కరిముల్లా ఖాన్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందించారన్నారు. కరిముల్లా ఖాన్ తో పాటు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విభాగాధిపతులు, నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులను కూడా జిఎంసి నుండి ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO